జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 22 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4



## త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రి నెంబర్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :*




త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న సమస్యను పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రి నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి, అధికారులు నిర్లక్ష్యం వహించినా , అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు

మిగతా 2 లో...

- రిజిస్ట్రేషన్ల పేరుతో లక్షల రూపాయలు దండుకుంటున్న వైనం
- కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది నిర్వాకం
- ప్రభుత్వ భూములను సైతం అక్రమ రిజిస్ట్రేషన్లు
- ఏజెన్సీ భూములను నాన్ ఏజెన్సీగా మారుస్తూ..
- అశ్వరావుపేటలో ఏజెన్సీ భూములన్ని అన్యాక్రాంతం
- కీలకంగా వ్యవహరిస్తున్న అక్కడి స్టాంప్ వెండర్
- అక్రమాలకు కేంద్ర బిందువుగా డాక్యుమెంట్ రైటర్ నరేష్
- అమాయక ప్రజలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేత
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..




# ఏజెన్సీలో.... ఆర్థిక సంక్షోభం..?



◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

పార్టీషన్ రిజిస్ట్రేషన్ పేరిట చేస్తున్న అక్రమ వసూళ్ళతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. అమాయయక ప్రజలను ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటే ఓ కఠినమైన వ్యవహారమంటూ భూతద్దంలో చూపిస్తూ వేణు మాధవుని బృందం లక్షల రూపాయలు కొల్లగొడుతుంది. కొందరు ప్రబుద్ధులు ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబాలను అత్యాశకు గురిచేసి ఈ పార్టీషన్ రిజిస్ట్రేషన్ల కై ప్రేరేపిస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఇంటి రుణం పొందొచ్చని నమ్మ బలుకుతూ లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారు.

2 లో..

## అమ్మవారి సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ

*ఆళ్ళపల్లి. ఫిబ్రవరి21. ప్రజాజ్యోతి*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపం చాయతీ పెద్దూరు గ్రామంలో కొమరం వంశీయుల ఆధ్వర్యంలోరెక్కల రమక్క జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా నిర్వహింస్తారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహం. భక్తి శ్రద్దాలతో బెరుంబోయిన వంశీయులు అమ్మవారి జాతర ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రెక్కల రమక్క జాతర నిర్వహణ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శర్మ అమ్మవారి సన్నిధి కి విచ్చేసి తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొమరం వంశీయుల నిర్వహణ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని చిరు సత్కారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, కొమరం వంశీయులు మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంత్, ప్రభుత్వ టీచర్ కొమరం రాంబాబు, కొమరం వెంకటకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్ కు భవిత కేంద్రాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో ఉన్న పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు . తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల

మిగతా 2 లో...

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రి నెంబర్

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్ర స్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు. టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా , అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు. టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమ స్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు.

## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్ కు భవిత కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి...)

ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ITI చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లా డుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి, నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీ రామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఆర్థిక సంక్షోభం..?

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి :*

పార్టీషన్ రిజిస్ట్రేషన్ పేరిట చేస్తున్న అక్రమ వసూళ్ళతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. అమాయక ప్రజలను ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటే ఓ కఠినమైన వ్యవహారమంటూ భూతద్దంలో చూపిస్తూ వేణు మాధవుని బృందం లక్షల రూపాయలు కొల్లగొడుతుంది. కొందరు ప్రబుద్ధులు ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబాలను అత్యాశకు గురిచేసి ఈ పార్టీషన్ రిజిస్ట్రేషన్ల కై ప్రేరేపిస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఇంటి రుణం పొందొచ్చని నమ్మ బలుకుతూ లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేదలు లక్షల రూపాయలు అధిక వడ్డీలకు తెచ్చుకుంటూ మధ్యవర్తులకు సమర్పిస్తున్నారు. కొంతమంది రిజిస్ట్రేషన్లు చేయించుకుని అధిక వడ్డీ రేటుకు లోన్లు పొంది తిరిగి కట్టలేక కొంత కాలం తరువాత సతమతమవుతుంటే మరికొందరు మాత్రం లోన్లకి అర్హత సాధించలేక అప్పటికప్పుడే విలాసవంతమైన వేటుకు గురవుతున్నారు. ఈ తతంగం అంతా పార్టీషన్ రిజిస్ట్రేషన్ కేంద్రం గానే మొదలవుతుంది. కల్లాకపటం ఎరుగని ఏజెన్సీ గ్రామాలలో కొందరు ప్రబుద్ధులు కలిసి ఆర్థిక సంక్షోభానికి తెర లేపుతున్నారు. జిల్లా కేంద్రంలోని సబ్ .. రిజిస్టర్ కార్యాలయంలో ఇంతటి ఆర్థిక దోపిడి జరుగుతున్న సంబంధిత అధికారులు , జిల్లా కలెక్టర్ మాత్రం చోద్యం చూస్తున్నారు.

### డాక్యుమెంట్ రైటర్ కేంద్ర బిందువుగా..

పార్టీషన్ రిజిస్ట్రేషన్ వ్యవహారం గత కొంత కాలంగా నడుస్తున్న, గడిచిన రెండు నెలల నుండి మాత్రం మరీ సృతి మించి పోయిందని తెలుస్తుంది. ప్రస్తుతం సబ్ రిజిష్టర్ గా వ్యవహరిస్తున్న అధికారి అక్రమ సంపాదనకు అలవాటు పడి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. ఈ రెండు నెలల వ్యవధిలోనే సుమారు 600 పైగా పార్టీషన్ రిజిస్ట్రేషన్లు చేసినట్టు అధికారిక వర్గాలు తెలుపుతున్నాయి. ఒక్కో ఫైలుకి సబ్ రిజిస్టర్ అధికారి రూ. 25 వేలు తీసుకొనగా, జూనియర్ అసిస్టెంట్ గా వ్యవహరిస్తున్న మరో అధికారి రూ. 5 వేలు మిగిలిన కార్యాలయ బృందం రూ. 10 వేల రూపాయలు అమామ్యం పుచ్చుకుంటున్నట్టు రిజిస్ట్రేషన్ కార్యాలయ ప్రాంతం కోడై కూస్తుంది. అయితే ఈ వ్యవహారమంతా అక్రమ డాక్యుమెంట్ రైటర్ గా పేరొందిన నరేష్ అనే వ్యక్తి కేంద్ర బిందువుగా నడిపిస్తున్నారు. ప్రతీ రోజు సాయంత్రం లెక్కలు తేల్చి ఈ అక్రమార్కుడు ఎవరి వాట వారికి సర్దుబాటు చేస్తున్నాడు. అయితే ఇవన్ని అరోపణలే అని ఈ కార్యాలయం అధికారులు కొట్టిపడేస్తున్న వీటిని నిజం అనిపించే కొన్ని సంఘటనలు ఉన్నాయని , మరికొంత మంది సిబ్బంది తెలుపుతున్నారు. వాస్తవానికి ఈ కార్యాలయంలో అధికారికంగా ఎలాంటి డాక్యుమెంట్ రైటర్లకు అనుమతి లేదు. పరిస్థితులను బట్టి ఆయా వ్యక్తులు తమ అవసరాన్ని బట్టి ఇక్కడ కార్యాకలపాలు చేస్తూ ఉంటారు. అయితే ఈ నరేష్ అనే వ్యక్తి రోజువారి కార్యాలయం ప్రారంభం మొదలు మూసివేత వరకు ఆఫీసులోని అందరి అధికారులపై యజామాయిషి చెలాయిస్తు ఉండడం ప్రజాజ్యోతి నిఘాలో వెల్లడైంది. కార్యాలయంలోనే వివిధ డాక్యుమెంట్లు రాసుకుంటూ నేరుగా సబ్ రిజిస్టర్ క్యాబిన్లో దూరి విచ్చలవిడిగా వ్యవహరించడం , ఈ అధికారి కూడా ఈ అక్రమార్కున్ని సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో తనకారులో ఎక్కించుకుని కొంత దూరం వెళ్లిన తర్వాత దింపడం లాంటి అంశాలు ప్రజాజ్యోతి స్టింగ్ ఆపరేషన్లో తేట తెల్లమైంది. ఇప్పటికే అక్రమ డాక్యుమెంట్ రైటర్ అవకతవకలపు కాగితాల సృష్టి కర్త గా ఈ నరేష్ అనే వ్యక్తి జిల్లా వ్యాప్తంగా పేరు గాంచాడు. గతంలో కొందరు అధికారులు, ప్రస్తుతం ఉన్న సహచరులు ఈ అక్రమార్కునితో కొంత జాగ్రత్త వహించి ముందుకు సాగుతూ ఉంటారు. కాని ప్రస్తుత సబ్ రిజిస్టర్ మాత్రం అక్రమ ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతూ ఇతనితో బలమైన స్నేహబంధాన్ని కొనసాగిస్తున్నారని తెలుస్తుంది.

### ఇప్పటి వరకూ ...

ప్రస్తుతం ఉన్న సబ్ రిజిష్టర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు నిబంధనలను ఉల్లంఘించి రిజిస్ట్రేషన్లు చేసినట్టు తెలుస్తుంది. దాంతో పాటు పార్టీషన్ రిజిస్ట్రేషన్ పేరుమీద లక్షల రూపాయలు అక్రమ మార్గంలో సంపాదించారని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రజాజ్యోతి పరిశీలనలో వెల్లడైన కొన్ని..

* పాల్వంచలోని గట్టాయిగూడెం పరిధిలో సర్వే నెంబర్ 665/ఆ లో 2807 గజాల స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడ్డాడు.

* ఈ సర్వే నెంబర్ లోని స్థలాన్ని 12 భాగాలుగా విభజించి ఒక్కో ప్లాట్ 200 గజాలు చొప్పున రిజిస్ట్రేషన్ కు పూనుకున్నాడు.

* జనవరి 27వ తేదీన 427/ 2025 నుంచి 438/2025 సిరీస్ నెంబర్లలో క్రమబద్ధీకరించినట్లు వెల్లడైంది.

* దీనికై ఒక్కింటికి రూ. 5 లక్షల రూపాయల చొప్పున మొత్తంగా 60 లక్షల రూపాయలు ముడుపులు అందాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

* 817/61/1/ఎ సర్వే నెంబర్లో గల 963 గజాల ప్రభుత్వ భూమిని 5 ప్లాట్లుగా విభజించి రిజిస్ట్రేషన్ కు పూనుకున్నారు.

* 3834/218 డాక్యుమెంట్ ప్రకారం జనవరి నెల 31వ తేదీన ఈ అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారు.

* ఇంటి పత్రాలు కీలక డాక్యుమెంట్లు అప్పటికప్పుడు సృష్టిస్తూ ఈ కార్యాలయ విచ్చలవిడిగా వ్యవహరిస్తుంది.

* ఇప్పటి వరకు పార్టీషన్ రిజిస్ట్రేషన్ ల పేరిట 600 కు పైగా ఫైళ్లు నమోదు అయ్యాయి.

* ఈ పార్టీషన్ రిజిస్ట్రేషన్ పై ప్రస్తుత సబ్ రిజిస్టర్ ను వివరణ కోరిన ప్రతీసారి ఇక్కడ అలాంటి రిజిస్ట్రేషన్లు అవ్వడం లేదని బుకాయిస్తున్నారు.

* కాని గడిచిన గురువారం ఒక్కనాడే సుమారు 20 పై చిలుకు పార్టీషన్ రిజిస్ట్రేషన్ అయినట్లు తెలుస్తుంది.

* దీంతో పాటు అశ్వారావుపేటలో ఉండే స్థానిక స్టాంప్ వెండర్ గా పేరొందిన ఓ వ్యక్తితో పాటు మరో నలుగురు వ్యక్తులు కొన్ని అక్రమ రిజిస్ట్రేషన్ల అవకతవకలకు పాల్పడ్డట్టు మా పరిశీలనలో వెల్లడైంది.

* అశ్వారావు పేట పరిసర ప్రాంతంలో ఉన్న కొన్ని ఏజెన్సీ నివాస భూములకు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి నాన్ ఏజెన్సీ భూములుగా కన్వర్ట్ చేస్తూ సాధారణ రిజిస్ట్రేషన్ కు పూనుకుంటున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే అక్కడి అశ్వరావుపేట స్టాంప్ వెండర్ గా పేరొందిన ఓ వ్యక్తి, డాక్యుమెంట్ రైటర్ నరేష్ , ప్రస్తుత సబ్ రిజిష్టర్ లక్షల రూపాయలు కూడబెట్టుకున్నట్లు బహిర్గతమైంది.

కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం కేంద్రంగా ఇంతటి అవకతవకలు జరుగుతున్నా ఉన్నతాధికారులు ఉదాసీనత వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఈ అధికారుల తీరు వల్ల సాధారణ ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ భూములు సైతం విచ్చలవిడిగా అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన చట్టాలు సైతం ఉల్లంఘనకు దారి తీస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్థిక సంక్షోభానికి దారి తీసింది. ఇక్కడి ప్రజలు సైతం పార్టీషన్ వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఈ వ్యవహారం పై ఆడిట్ చేయిస్తాం.... జిల్లా రిజిష్టర్ అధికారి రవీందర్ రావు

కొత్తగూడెం సబ్ రిజిష్టర్ కార్యాలయంలో గడిచిన రెండు నెలల్లో కొన్ని అవకతవకలు జరిగినట్టు మా దృష్టికి వచ్చింది. ఇక్కడ డాక్యుమెంట్ రైటర్ గా వ్యవహరిస్తున్నకొందరు అధికారులను ప్రేరేపిస్తున్నట్టు సమాచారం ఉంది. ఈ కార్యాలయంలో అధికారికంగా ఏ డాక్యుమెంట్లు రైటర్ కు అనుమతి లేదు. మొదటిగా ఈ కార్యాలయంలో అలాంటి వ్యక్తులకు నిషేదమని బోర్డు ఏర్పాటు చేయిస్తాం. పరిమితికి మించిన రుసుముతో పార్టీషన్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు కూడా మా దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారంపై వెంటనే ఆడిట్ నిర్వహిస్తాం. ఏమైనా అవకతవకలు జరిగినట్టు మా ఆడిట్ లో తెలితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# దైవారాధనతోనే మానసిక ప్రశాంతత

*ములకలపల్లి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:*

మానవుల్లో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికితీసి, నైతికంగా , సామాజికంగా ,ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేర్చే మహత్తు ఉపవాసాలకు ఉన్నదని జమాతె ఇస్లామీ హింద్ భద్రాద్రి జిల్లామహిళా అధ్యక్షురాలు పర్విన్ ముస్తఫా, రామవరం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం జగన్నాధపురంలో రంజాన్ రాకడను పురస్కరించుకొని జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. మానవ మనుగడ కోసం దేవుడు ఈసృష్టిని ఎంతో అనువుగా మలిచాడని,సృష్టిలోని ఏర్పాట్లను చూస్తే మనకు ఈ విషయం అర్థమవుతుందన్నారు. ప్రాపంచిక వ్యామోహంలో పడినమానవుడు దైవాన్ని గుర్తించలేకపోతున్నాడని అన్నారు. ఎంతో ఒత్తిడితో కూడిన ఈనాటి యాంత్రిక జీవన విధానంలో మనిషికి మానసిక ప్రశాంతత కరువయిందని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ఈరోజు ప్రతిఒక్కరూ ఒత్తిడికి గురవుతున్నారని, ప్రశాంతతకు దూర మై పొయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల్లో , వ్యాపారాలో పోటీ తత్వం కూడా దీనికి ఒక కారణమన్నారు. వీటినుండి




ఉపశమనం పొంది , మానసిక ప్రశాంతతను సాధించడానికి ఉపవాసవ్రతం దివ్యఔషధంగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల ప్రాపంచిక ప్రయోజనాలే కాకుండా పార లౌకిక సాఫల్యం కూడా సిద్ధిస్తుందన్నారు. దాసుణ్ణి దైవానికి దగ్గరచేసే మహత్తర ఆరాధన అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమలో జేఐహెచ్ జిల్లా అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ యజ్దానీ, ఉపాధ్యక్షుడు షరీఫ్ , ఇర్ఫాన్ , ముర్తుజా అలీ, అబ్దుల్ జబ్బార్ బాజీ బాబ, జమాల్ , లాల్ బీ, మస్తాన్ బీ, రజియా, జాఫర్, షబ్బీర్ , యాఖుల్ భికార్ , జమీర్ ,వాజిద్ ,లాల్ అహ్మద్ , పుల్లుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఇసుక రవాణా అనుమతి ఇవ్వాలి

**– సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు , కల్లూరి వెంకటేశ్వరరావు**



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ ల వద్ద నుంచి ట్రాక్టర్లు ద్వారా ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు.శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ ల వద్ద నుంచి ట్రాక్టర్లు ద్వారా ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని,గతంలో స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనుమతి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని, ఇసుక కొరత సృష్టించవద్దని, ఇసుక రీచ్ ల నుండి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు అనుమతి ఇచ్చినట్లుగానే స్థానికులకు కూడా ఇసుక రీచ్ ల వద్ద నుండి ఇసుక అనుమతి ఇవ్వాలని, ఇసుక కొరత కారణంగా చేతివృత్తుల వారు భావన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రులు, రాడ్ బెండింగ్, పెయింటింగ్, ఎలక్ట్రీషియన్, పంపింగ్ తదితర కార్మికులు ఉపాధి లేకుండా పోయి ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుక అనుమతి ఇవ్వాలన్నారు, సొంత ఇల్లు కట్టుకునే వారి కలగానే మిగిలిన పరిస్థితులు కనబడుతున్నాయని, ఈ పరిస్థితులు పోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్థానిక అవసరాల కోసం ట్రాక్టర్లలో ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీనరేజ్ ట్రాన్స్పోర్ట్ వారి వారి అవసరాలను బట్టి చెల్లించి తీసుకువెళ్తారని స్థానిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తోలుకొనుటకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నూప. పోతయ్య, మండల కార్యవర్గ సభ్యులు పాల్వంచ రామారావు, నూప.తిరుపతిరావు, పాలంచ రామారావు,నాని పెళ్లి భద్రం, పోడియం ఆదిలక్ష్మి, కోడి రెక్కల రాజారావు, ఉప్పులూరి నాగరాజు,తోట శ్రీనివాస్,కానిది శ్రీనివాస్ మడకం శ్రీనివాస్,తాటి శ్రీనివాస్, పాల్గొన్నారు

# రాజ లింగమూర్తి హత్య పై జ్యూడిషియల్ విచారణ జరిపించాలి

**–తెలంగాణ ప్రజా ఫ్రెంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ఎట్టి**



**టేకులపల్లి, ఫిబ్రవరి 21,ప్రజాజ్యోతి :** తీవ్ర సంచలనం సృష్టించిన భూపాలపల్లికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి సామాజిక బాధ్యతగా ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు, శిఖం భూముల అన్యాక్రాంతం. పలు ప్రైవేటు సంస్థలపై న్యాయ పోరాటాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజలింగమూర్తిపై 18 కేసులతో పాటు పీడీయాక్ట్ నమోదైంది. హైకోర్టును ఆశ్రయించడంతో 98రోజులు జైలు జీవితం గడిపారు,గత అసెంబ్లీ ఎన్నికల ముందు లక్ష 35 వేల కోట్లతో కట్టిన మేడిగడ్డ ప్రాజెక్ట్ అవినీతి జరిగిందని, నాణ్యతా లోపంతో నిర్మించడంతోనే బ్యారేజీ కూలిపోయిందని ప్రాజెక్ట్కు ఖర్చుపెట్టిన రూ.లక్షల కోట్లు రికవరీ చేసేంత వరకు న్యాయ పోరాటం చేస్తానని జనవరి 2024న మీడియాకు వెల్లడించారు. ఈ విషయమై పిటీషన్ వేయగా భూపాలపల్లి జిల్లా కోర్టు స్వీకరించింది. అప్పటి సీఎం కేసీఆర్, హరీష్ రావు, రజత్ కుమార్, స్మితాసభర్వాల్, హరిరామ్, శ్రీధర్, మెగా కృష్ణారెడ్డి, ఎల్అండ్టీ కంపెనీ ఎండీ సురేష్ కుమార్ జిల్లా కోర్టు ద్వారా సమన్లు పంపించారు. వారి తరుపున న్యాయవాదులు హాజరు అయ్యారు, ప్రస్తుతం టిఆర్ఎస్ నాయకులు అనేకసార్లు కేసును విత్ డ్రా చేసుకోమని ప్రలోభాలకు గురి చేశారు ప్రలోభాలకు లొంగక పోవడం వలన నడి రోడ్డు పై ప్రాణం తీశారు. హత్యకు కేసీఆర్, కేటీఆర్ సూచనలతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, హరిబాబు, రేణుకుంట్ల కొమురయ్య, సంజీవ్, రవిలు కుట్ర చేసి చంపారని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆరోపింపిస్తుంది, ఈ హత్య పైన జ్యూడిషియల్ విచారణ జరిపించాలి కారకులైనవారిపైనకఠిన చర్యలు తీసుకుని రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

# గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు



**పాల్వంచ, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ):** ఎండాకాలం వస్తున్న దృశ్య గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి గారు, తాసిల్దారు జి వివేక్ గారు సూచించారు ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో మండల స్థాయి అధికారులకు కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది,నీళ్లకు ఇబ్బందులు లేకుండా హ్యాండ్ పంపు రిపేర్లు, ఇతర సమస్యలు ఉంటే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని,విద్యుత్ వినియోగం పెరుగుతున్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు 1912 కు కాల్ చేయాలని లేదా గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలన్నారు,ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ ప్రాధాన్యత పనులు మరియు పంచాయతీరాజ్ వారు చేపడుతున్న సిసి రోడ్డు పనులు మార్చి 15 లోపు పూర్తి చేసి మార్చి చివరిలో పేమెంట్ కూడా చేయాలని సూచించారు,ఈ సమావేశంలో ఎంఈఓ శ్రీరామ్మూర్తి,ఏవో శంభో శంకర, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న,ఏపీవో పోరండ్ల రంగా,ఏఈలు ప్రతాప్ కుమార్,శ్రీనివాస్, మహేశ్వరి, ఏపిఎం రాంబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**ములకలపల్లి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:** ఉమ్మడి పూసుగూడెం పంచాయతి పరిధిలో ఒడ్డురామవరం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మన్న క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం భుక్యా ధర్మ ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భుక్యా ధర్మ, భానోతు ప్రసాద్ ల సహకారంతో ఉమ్మడి పూసుగూడెం పంచాయతీ స్థాయి లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, మొత్తం 10 టీములు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు బోడ అవినాష్, లావుడ్య సురేష్, గుగులోత్ రమేష్, గుగులోత్ ప్రవీణ్, బొర్రా సుధాకర్, కోర్స దుర్గారావు, సునావత్ వీరన్న, బోడ నాగరాజు నాయక్, దారవత్ వెంకన్న, దారావత్ మహేష్, గుగులోత్ సురేష్, గుగులోత్ యక్కన, భుక్యా జగదీష్, భుక్యా రమేష్, భుక్యా సంపత్, బోడ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు భవిష్యత్తును కాపాడండి



**ఇల్లెందు, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:** బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందు భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇల్లందులో ఉన్న జెకె5 ఓసి త్వరలో మూతపడనుందని, నూతన గని ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. జెకె5 ఓసి మూతపడితే కార్మిక బదిలీలతో కార్మికులు ఇబ్బంది పడనున్నారని తెలిపారు. ఇప్పటికే కార్మికులు బదిలీల వార్త లు వస్తున్నాడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. తెలంగాణ కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ ఉన్న సమయంలో కార్మికుల సమస్యలు పరిష్కరించామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జెకె5 ఓసి కార్మికుల బదిలీలపై వస్తున్న వార్తలకు సంబంధించి అధికారులు బదిలీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లెందులో త్వరితగతిన నూతన ఓసిని ప్రారంభించి ఇల్లందు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# కష్టజీవుల ముద్దుబిడ్డ పువ్వాడ ఉదయ్

**– ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దాం**



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి ):** కష్టజీవుల ముద్దుబిడ్డ, పేదల పెన్నిధి, నిస్వార్థ కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్ కుమార్ అని సిపిఐ పట్టణ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మా రెడ్డి శివాజీ అధ్యక్షతన పువ్వాడ ఉదయ్ కుమార్ వర్ధంతి సభ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఏపూరి మాట్లాడుతూ కష్టజీవులకు అండగా ఉంటూ, పేదల గుడిసెల్లో ఒకటిగా మెలుగుతూ శ్రమజీవుల తోబుట్టువుగా పువ్వాడ ఉదయ్ కుమార్ పేరు తెచ్చుకున్నారని అన్నారు. అనుక్షణం పేదలకు మేలు చేసేందుకు పరితపిస్తూ వారి పక్షాన అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఉదయ్ భౌతికంగా లేకున్నప్పటికీ పేదల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఓ పోరాట యోధున్ని కోల్పోవడం బాధాకరమైనప్పటికీ ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంభం మెట్టు శ్రీనివాస్, రామరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య



**ఇల్లెందు, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:** పట్టణంలోని కొత్త కాలనీలో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. జక్కుల అరవింద్ (22) అనే యువకుడు గురువారం రాత్రి సమయంలో తన బంధువుల ఇంటికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో తల్లి అనేకమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడంతో ఉదయం బంధువుల ఇంటికి వెళ్లి చూడగా కుమారుడు ఉరి వేసుకొని ఉండటాన్ని చూసి గుండెలవిసేలా ఏడ్చింది. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి పోలీసులకు సమాచారం అందించడంతో ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## తమార్కెట్ సబ్ యార్డ్ ను సందర్శించిన తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు



**టేకులపల్లి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ రీసెర్చ్ వర్క్ కోసం విద్యార్థులు శుక్రవారం ఇల్లందు మార్కెట్ కమిటీ ఆధీనంలో గల టేకులపల్లి మార్కెట్ సబ్ యార్డ్ ను సందర్శించారు. రైతులు పండించే పంటలు,వారికి వచ్చే దిగుబడి, ధరలు వివరాలను విద్యార్థులు రైతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న మార్కెటింగ్ అధికారులు విద్యార్థులకు అమ్మకాలు, కొనుగోలు ,పండించిన పంటను మార్కెట్కు తీసుకొచ్చే విధానాన్ని వివరించారు.

## మొక్కజొన్న రైతులను ముంచిన అకాల వర్షం





**టేకులపల్లి, ఫిబ్రవరి 21,ప్రజాజ్యోతి :**

మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షం మొక్కజొన్న రైతులను నిండా ముంచింది. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై కుండపోత వర్షం కురిసింది. వర్షపు నీటి బరువుకి, గాలి కి సుఖాలబోడులోని భూక్య మాన్సింగ్ మూడు ఎకరాల మొక్కజొన్న తోట పూర్తిగా నేల మట్టమయింది. అలాగే బేతంపూడి, వెంకట్యాతండా, టేకులపల్లి, దాసు తండ పలు గ్రామాల్లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంట పూర్తిగా నెలమట్టమై రైతులను పూర్తిగా నష్టపరిచిన అకాల వర్షం దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు, ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**ములకలపల్లి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో కవుల చిత్రపటాలు, వారి రచనల గ్యాలరీ లను ఏర్పటు చేసి విద్యార్థులకు వివరించారు. తెలుగు జానపదాలు, వాటి నృత్యాలు, కవులు, వారి రచనల పై విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారు. కవులు, కవియిత్రుల వేషధారణలతో విద్యార్థులు పాఠశాలకు హాజరై అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం జి భావ్ సింగ్, తెలుగు ఉపాధ్యాయురాలు ఎం కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి :**



ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు నిత్యం వారికి అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్ పి రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు సబ్ డివిజన్లోని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను అక్కడ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సై రతీష్ , టిఎస్ఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె ప్లాట్లకు చిగురించిన ఆశలు

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామపంచాయతీ లేఅవుట్ క్రమబద్ధీకరణ**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి అభినందనీయం**

**శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**





**కొత్తగూడెం ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి :**

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో కొత్త పుంతలు తొక్కనుంది అనడంలో సందేహం లేదు. గ్రామపంచాయతీ లే అవుట్ క్రమబద్ధీకరణ చేయడంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కృషి అభినందనీయమని ఖమ్మం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పలేదని కొన్ని ఏళ్ల తరబడి ఎదురుచూసిన పల్లె జనానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పంచాయతీ లేఅవుట్ క్రమబద్ధీకరణ కృషి సుదీర్ఘమైన చరిత్రగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అవుతుందన్న ఆందోళన చెందిన వ్యాపారస్తులకు ఇదొక మంచి అవకాశం అని ఆనందం వ్యక్తపరిచారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితే దేశం ఆర్థిక రంగంగా పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్లు ఏజెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**ఆతీధ్యం ఇస్తున్న సింగరేణి**

**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి :**



కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో నేడు జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా & పురుషుల) పోటీల ఏర్పాట్లను శుక్రవారం జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ & పిఎం కవితా నాయుడు పరిశీలించారు. సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో 22, 23 నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ & పిఎం కవితా నాయుడు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా & పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుంది అని, ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్ల లో సిఐఎల్ మినహా 9 బొగ్గు సంస్థల జట్ల అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిటఎల్, ఎన్సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ జట్ల నుండి 284 క్రీడాకారులు (మహిళలు: 107, పురుషులు: 177) మంది 38 విభాగాల ( మహిళా & పురుషుల) పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేడు జరిగే ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథి సంస్థ డైరెక్టర్ (ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు , 23వ తేదీ న జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిథి గా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటారని తెలిపారు. విజేతలకు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ చేతులమీదుగా ట్రోఫీల ప్రధానం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏజిగఎం(ఈ&ఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, బి.రాజ గోపాల్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్నెట్ తదితరులు పాల్గొన్నారు.